## బీజేపీతోనే గిరిజనుల అభ్యున్నతి



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి మురుగన్

అచ్చంపేటటౌన్, మే 5 : గిరిజనుల అభ్యున్నతి బీజేపీతోనే సాధ్యమని కేంద్ర మంత్రి ఎల్. మురుగన్ అన్నారు. ఆదివారం అచ్చంపేట పట్టణంలోని శామ్స్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన గిరిజన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గిరిజన స్థితిగతులను మార్చే ప్రభుత్వం నరేంద్రమోదీ ప్రభుత్వమన్నారు. గిరిజన ఆడ బిడ్డను రాష్ట్రపతిగా చేసి గిరిజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడిన ఘనత ప్రధానమంత్రి మోదీదేనని పేర్కొన్నారు. నల్లమల ప్రాంతంలో ఆయుర్వేద కళాశాలను ఏర్పాటు చేసేందుకు బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఎంపీ రాములు మాట్లాడుతూ ఈ పదేండ్ల పాలనలో బీజేపీ ప్రభుత్వం ఎంతో కఠినమైన నిర్ణయాలు తీసుకొని భారత దేశ ఔనత్యాన్ని చాటిందన్నారు. ఎన్నో ఏండ్లుగా ఎమ్మెల్యేగా, ఎంపీగా, మంత్రిగా మీకు సేవలందించానని ప్రస్తుతం నా కుమారుడు భరత్ ప్రసాద్ సేవ చేసేందుకు మీ ముందుకు వచ్చాడన్నారు. బీజేపీ నాగర్‌కర్నూల్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భరత్‌ప్రసాద్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి నరేంద్రమోదీని మూడో సారి ప్రధానిని చేసేందుకు గిరిజనులంతా ఏకం కావాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కల్యాణ్ నాయక్, నాయకులు కట్ట సుధాకర్ రెడ్డి, మంగ్యానాయక్, రవినాయక్, రేణయ్య, గణేశ్ మోడీ, పత్యా నాయక్, చందూలాల్ చౌహాన్, బాలాజీ, నరేందర్ రావు, సైదులు యాదవ్, జానకి, సుగుణమ్మ పాల్గొన్నారు.

## కారు-ద్విచక్రవాహనం ఢీ : యువకుడి మృతి

నాగర్‌కర్నూల్, మే 5: తెలకపల్లి మండలంలో కారు, ద్విచక్రవాహనం ఢీకొన ఘటనలో ఓ యువకుడు మృతి చెందాడు. ఎస్సై నరేశ్ కథనం మేరకు తెలకపల్లి మండలం పెద్దూరు గ్రామానికి చెందిన కోళ్ల నాగేశ్(26) ఆదివారం ద్విచక్రవాహనంపై తెలకపల్లికి వస్తుండగా మదనాపూర్‌కు చెందిన భగవంతురావు కారులో తన స్వగ్రామానికి వెళ్తుండగా గౌరెడ్డిపల్లి సమీపంలో ఎదురెదురుగా ఢీకొన్నారు.

ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన నగేశ్‌ను నాగర్‌కర్నూల్ ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామన్నారు.


**Form C-1**

**(For Candidate publish in Newspapers, TV.)**

Declaration about criminal cases.

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil ) No. 536 of 2011 (Public interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **Dr.PRAVEEN KUMAR REPALLE SIVA, Son of Late B.R.SAVARANNA aged 57 Years, resident of H.No.1-61, Santhosh Nagar, Aalampur, Jogulamba Gadwal District, Telangana- 509152**

Name of political party : **BHARAT RASHTRA SAMITHI (BRS)**

(Independent candidates should write " Independent" here)

Name of election : **General Elections to House of People - 2024.**

Name of Constituency :**12-NAGARKURNOOL (SC) Parliamentary Constituency, TELAGNANA**

I, **Dr.PRAVEEN KUMAR REPALLE SIVA** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

| Sl No. | Name of Court | Case No. and Dated | Status of Case(s) | Section (s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1) | Not Applicable | FIR No.90/2023, Bejjur Police Station, Kumarambheem Asifabad District | Case is under investi-gation. | U/s.188 of IPC. It is alleged that, conducted public meeting at munjampally village and violated model code of conduct. |
| 2) | Not Applicable | FIR No.221/2023, KagaznagarTown Police Station, Kumarambheem Asifabad District. | Case is under investi-gation. | U/s.188 of IPC r/w 7 RIA. It is alleged that entered into Mehraj Mosque and conducted meeting and violation of model code of conduct. |
| 3) | Not Applicable | FIR No.234/2023, KagaznagarTown Police Station, Kumarambheem Asifabad District. | Case is under investi-gation. | U/s.395, 307, 427, 171-F, r/w 34 of IPC. It is alleged that, stopped vehicle of the complainant and damaged vehicle, snatched 25,000/- and attempted to kill. |
| 4) | Not Applicable | FIR No.348/2023, Suryapet TN Police Station, Suryapet District. | Case is under investi-gation. | U/s.143, 341, 188, r/w 149 of IPC. It is alleged that, being a member of an unlawful assem-bly,conducted rally with BSP party flags beyond the permitted route. |
| 5) | Not Applicable | FIR No.144/2021, Karimnagar III Town Police Station, Karimnagar District. | Case is under investi-gation. | U/s.153-A, 295-A, 298, r/w 34 of IPC. It is alleged that promoting enmity between different groups on ground of religion, race, place of birth, residence, language etc., and doing acts prejudicial to main-tenance of harmony. |

(B) Details about cases of conviction for criminal offences

| Sl No. | Name of Court & date(s) of order(s) | Description of offences(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1 | -Not Applicable- | -Not Applicable- | -Not Applicable- |
| 2 | -Not Applicable- | -Not Applicable- | -Not Applicable- |
| 3 | -Not Applicable- | -Not Applicable- | -Not Applicable- |

Sd/-

**Dr.PRAVEEN KUMAR REPALLE SIVA**


# ప్రశ్నించే గొంతుకను గెలిపిద్దాం

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు
- ఆర్ఎస్‌పీకి మద్దతుగా ఇంటింటి ప్రచారం



అచ్చంపేటటౌన్ : ఓటరును ఆప్యాయంగా పలకరిస్తున్న గువ్వల బాలరాజు



యాదిరెడ్డిపల్లిలో మాట్లాడుతున్న మర్రి జనార్దన్‌రెడ్డి

అచ్చంపేటటౌన్, మే 5 : ఈ ప్రాంత ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుక, బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్‌ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఓటర్లను కోరారు. ఆదివారం ఆయన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపు కోసం పట్టణంలోని 3వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్లకు నమూనా ఈవీఎంలో కారు గుర్తును చూపిస్తూ ఆర్ఎస్‌పీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేక కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందన్నారు. ఈ నెల 13 తేదీన జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయాలన్నారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అని ఆయన తరపున పార్లమెంట్‌లో మాట్లాడే గొంతుక ఉండాలంటే కారుగుర్తుకు ఓటేసి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహ గౌడ్, కౌన్సిలర్లు, నాయకులు సుంకరి బాలరాజు, కృష్ణ, నర్సింహ, మహిళా నాయకులు పాల్గొన్నారు.

**తాడూరులో..**

తాడూరు, మే 5 : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్‌ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. తాడూరు మండలం యాదిరెడ్డిపల్లి, ఇంద్రకల్, ఐతోల్, బలాన్‌పల్లి, సిర్సవాడ, పాపగల్ గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో రైతులకు రుణ మాఫీతో పాటు 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు రూ. 2,500లు, రైతులకు గిట్టుబాటు ధర, రూ. 500లకే సిలిండర్, రైతులకు ఎకరాకు రూ.15 వేలు, కల్యాణలక్ష్మి కింది రూ.1లక్షతో పాటు తులం బంగారం వంటి హామీలను అమలు చేయలేదన్నారు. ఇప్పుడు మళ్లీ కల్లబొల్లి మాటలు చెప్పి కేంద్రంలో అధికారంలోకి రావాలని సీఎం రేవంత్‌రెడ్డి చూస్తున్నారని, ప్రజలు నమ్మలేని పరిస్థితిలో ఉండడంతో దేవుళ్లపై ఓట్లు వేస్తున్నారని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడిస్తేనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తారన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్‌ప్రవీణ్‌కుమార్‌ను గెలిపిస్తే కేంద్రంలో, రాష్ట్రంలో ప్రజల పక్షాన ఉండి రాష్ట్రానికి రావాల్సిన నిధులు వచ్చేలా కృషి చేస్తారన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ సమ్మద్‌పాషా, మాజీ సర్పంచ్ రమణ, నాయకులు తిరుపతిరెడ్డి, పర్వతాలు, శేఖర్‌గౌడ్, అనిల్‌రెడ్డి, బాల వెంకటయ్య, పరశురాములు, చిన్న రాములు, మధుసూధన్‌రెడ్డి, పర్వతాలు గౌడ్, లక్ష్మయ్య, బాలకృష్ణ, కేశవులుగౌడ్, రాజుగౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే నష్టపోతాం**

కల్వకుర్తి, మే 5 : ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయకుండా ప్రజలను వంచించిందని, బీజేపీ మతం పేరుతో ప్రజల్లో విద్వేషాలను సృష్టిస్తుందని, ఇలాంటి పార్టీ అభ్యర్థులకు ఓటు వేయొద్దని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పిలుపునిచ్చారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని 21వ వార్డుతోపాటు సుభాష్‌నగర్ కాలనీల్లో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను ఓటు వేయాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ షాహెద్, కౌన్సిలర్ సైదులు, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు మధు, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ మనోహర్‌రెడ్డి, ఖలీల్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

**తర్నికల్‌లో..**

కల్వకుర్తిరూరల్, మే 5: బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు విజయ్‌గౌడ్ కోరారు. ఆదివారం కల్వకుర్తి మండలం తర్నికల్‌లో ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆర్ఎస్‌పీకి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధిసాధ్యమన్నారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు రుక్నుద్దీన్, నాయకులు సురేశ్‌గౌడ్, దేవయ్య, వెంకటరత్నం, నర్సింహ, చెన్నగౌడ్, మాణిక్యరావు, కృష్ణ, శివ, రాజశేఖర్, అభి, భాను పాల్గొన్నారు.

**వెల్దండలో..**

వెల్దండ, మే 5 : మండల కేంద్రంతోపాటు చొక్కన్నపల్లిలో ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు బిజీగా మారారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. బీఆర్ఎస్ గెలిస్తేనే ఈ ప్రాంతం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు బీఆర్ఎస్ నాయకులు మధుసూదన్‌రెడ్డి, ఈదుల పల్లి శ్రీను, జోగయ్య, నిరంజన్, మల్లేశ్, రవి, ప్రభాకర్, సాయిలు పాల్గొన్నారు.



కల్వకుర్తి : బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేయాలని కోరుతున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం



కల్వకుర్తిరూరల్ : తర్నికల్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



మృతి చెందిన బాలపీరు

పెద్దకొత్తపల్లి, మే 5: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని దేవునితిర్మలాపూర్ గ్రామ సమీపంలో చోటు చేసుకున్నది. ఎస్సై సతీశ్ కథనం మేరకు దేవునితిర్మలాపూర్‌కు చెందిన బాలపీరు (25) ఆదివారం ద్విచక్రవాహనపై పెద్దకొత్తపల్లికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా వనపర్తి నుంచి వచ్చిన బొలేరో వాహనం గ్రామ సమీపంలో ఢీకొంది. దీంతో బాలపీరుకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య మహేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

# కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దు



జకినాలపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

ఊర్కొండ, మే 5: మండలంలోని జకినాలపల్లిలో ఆదివారం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ద్యాప వీరారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మి మరోసారి మోసపోవదన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నీళ్లు మన బీడు భూములకు పారాలంటే రెండోసారి మహబూబ్‌నగర్ ఎంపీగా మన్నె శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు మాజీ ఎమ్మెల్యే మర్రి ప్రచారం

బిజినేపల్లి, మే 5: మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పులెందర్‌రెడ్డి, ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఉదయం గుడ్లనర్వ, ఖానాపూర్ సాయంత్రం పోలేపల్లి, సల్కర్‌పేట, వడ్డేమాన్ గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు మద్దతుగా మర్రిజనార్దన్‌రెడ్డి ప్రచారం చేస్తారని పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# వాలీబాల్ శిక్షణా శిబిరం ప్రారంభం



తాడూరు : శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఉపాధ్యాయులు

తాడూరు, మే 5 : మండలంలోని మేడిపూర్‌లో జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ వేసవి శిక్షణా శిబిరాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఈటీ కుర్మయ్య మాట్లాడుతూ యువత క్రీడలపై ఆసక్తి చూపాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. విద్యార్థులు, యువకులు శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీను, అంజి, లింగం, క్రీడాకారులు పాల్గొన్నారు.

**ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం**

ఊర్కొండ, మే 5: మండలంలోని ఊర్కొండ పేటలో అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఊర్కొండ పేట ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ అదివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ యువతలో ఉత్సాహం నింపేందుకు గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ నాయకుల సహకారంతో ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్, బీజేపీ ఓబీసీసెల్ జిల్లా అధ్యక్షుడు నిరంజన్‌గౌడ్, కాంగ్రెస్ యువజన విభాగం మాజీ అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి, నాయకుడు వహీదొద్దీన్ పాల్గొన్నారు.

## సంగీత, నృత్య శిక్షణా శిబిరం ప్రారంభం

అచ్చంపేటటౌన్, మే 5: స్వర్ణభారతి కళానిలయం ఆధ్వర్యంలో పట్టణంలోని న్యూ ఎక్సీడ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన వేసవి సంగీత, నృత్య శిక్షణ శిబిరాన్ని ఆదివారం కరస్పాండెంట్ చంద్రమోహన్ సీనియర్ కళాకారుడు టీ.రఘుపతితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 రోజుల పాటు చిన్నారులకు కూచిపూడి, జానపదం, సంగీత వాయిద్యాల్లో శిక్షణ ఇస్తామన్నారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి నరేశాచారి, శిక్షకులు అంజి, కల్యాణ్, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కశిరెడ్డి ప్రచారం



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

వెల్దండ, మే 5 : కాంగ్రెస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లురవిని గెలిపించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం వెల్దండ మండలం చెరుకూరులో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి కరపత్రాలు చూపిస్తూ కాంగ్రెస్‌కు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మోతీలాల్, రవీందర్రావు, రాజశేఖర్, కృష్ణ, గోపాల్, తదితరులు ఉన్నారు.

## కలిసికట్టుగా పనిచేయాలి : ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

బిజినేపల్లి, మే 5 : పార్లమెంట్ ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలని ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పాలెం గ్రామంలోని బాలాజీ గార్డెన్స్‌లో కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యకర్తలు గడపగడపకు వెళ్లి పార్టీ ఇచ్చిన హామీలను ప్రజలకు వివరించి పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మల్లు రవి కుమార్తె శృతి, జెడ్పీటీసీ హరిచరణ్‌రెడ్డి, నాయకులు రాములు, తిరుపతిరెడ్డి, వెంకటస్వామి, మాన్యా నాయక్, అమృత్‌రెడ్డి, రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, పరశురాములు పాల్గొన్నారు.

# మండుతున్న ఎండలు..

- రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- కల్వకుర్తి మండలంలో 45.3 డిగ్రీల నమోదు
- జిల్లాలోని అన్ని మండలాల్లోనూ ఆరెంజ్ అలెర్ట్
- నిర్మానుష్యంగా పల్లె, పట్టణ రహదారులు



నిర్మానుష్యంగా రోడ్డు

నాగర్‌కర్నూల్, మే 5: నాగర్‌కర్నూల్ జిల్లాలో ఎండలు మంపడుతున్నాయి. ఎప్పుడూ లేనంతగా రోజు రోజుకూ ఉష్ణోగ్రతలు పెరిగి పోతుండడంతో జనం బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. దీంతో పల్లె, పట్టణ రోడ్లన్నీ నిర్మాణుష్యంగా మారుతున్నాయి. జిల్లాలో ఈ సారి ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటు తుండడంతో ఉక్కపోత, వడగాల్పులతో ఇంట్లో ఉండలేక, బయటకు రాలేక జనం ఉక్కిరిబిక్కిరౌతున్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోనూ 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ ప్రకటిస్తున్నది. జిల్లాలో ఆదివారం అత్యల్పంగా పదర మండలంలో 41.7 డిగ్రీ ఉష్ణోగ్రత నమోదు కాగా, మిగతా మండలాల్లో 44.9 డిగ్రీల లోపు నమోదైనట్లు అధికారులు తెలిపారు. కల్వకుర్తి మండలంలో అత్యధికంగా 45.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావడం తో అధికారులు రెడ్ అలర్ట్ జోన్‌లోకి వెళ్లగా మిగితా మండలాల్లో ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. ఎండల దాటి కి ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రాలేక పోతుండడంతో పట్టణ, పల్లె ప్రాంతాల్లోని రహదారులు నిర్మాణుష్యంగా మారాయి. అత్యవసరంగా బయటకు వచ్చేవారు చల్లదనం కోసం శీతల పానీయాలను ఆశ్రయిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మూగజీవాలు సైతం ఎండలకు తట్టుకోలేకపోతున్నాయి. అడవి జంతువులు నీటి కోసం జనావాసాల్లోకి వచ్చి పశువులపై దాడి చేస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా రు. అత్యవసరమైతేనే ఇండ్ల నుంచి బయటకు రావొద్దని నిపుణులు తెలిపారు.

## జాతీయ స్థాయిలో రాణించాలి

నాగర్‌కర్నూల్‌టౌన్, మే 5 : గ్రామీణ క్రీడాకారులు శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని సీఐ కనకయ్య అన్నారు. నాగర్‌కర్నూల్ మండల పెద్దముద్దునూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఖోఖో వేసవి శిక్షణా శిబిరాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా శిక్షణా శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. చిన్నతనం నుంచే మంచి అలవాట్లు నేర్చుకొని సమాజంలో ఆదర్శంగా నిలువాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారుడు చిన్నా, కోచ్ రమేశ్, గ్రామస్తులు ఉన్నారు.